# సోపానాలు...

## (నీతి పద్యాలు)



యల్. రాజా గణేష్ B.Sc.

# శ్రీ హేమా మహాశతకము

శ్రీకరము కరము దేవుడిచ్చిన వరముగ
విత్తులు చల్లిన పచ్చని మొక్కల శుభకరము
ఫల ఫలితమందు ఘనము నికరము కరము
దానమిచ్చువేళ పైనున్న దేవుని పోలు హేమా!

*జీవితము నిత్య అభ్యాస గ్రంథము*
*సాఫల్యతా ధన్యత ఆర్జిత ధన్యధనము*
*తానంటే తనువని నమ్మిన వానికి*
*నిజనివాస శ్వాస శాస్వతమా హేమా!*

నిగ్రహము లేక మట్టి విగ్రహ శరీరమ్ము
మట్టిలో మట్టగు మున్నీట వట్టి విగ్రహమ్ము
కరగని తరగని ఆత్మ రాతి విగ్రహమ్ము
సత్యమే దైవమ్ము సత్యమే దేవత కదరా హేమా!

అందరికీ అందించిన పరమాన్నం
నీకై కొంచమైనా మిగిలి లేదని
చింతించకు చెట్లు ఫలములన్నీ ఇచ్చి
నిశ్చింతగ ఆశించు పరమార్థం హేమా!

❀ ❀ ❀

*తోకలేని పక్షులుండునా ఇల*
*రెక్కల్లేక పిట్ట లెగురునా నింగిని*
*నీచ పదముద్ర మొద్దునిద్ర మానక*
*దిక్సూచి తెగ్గొట్టుకోకుర హేమా!*

❀ ❀ ❀

ఇలమెరిసే తారకలు బాలలు
వెలుగు పంచిపెంచే ఆకాసం చదువు
అందే చల్లని జాబిల్లి విజ్ఞానం
బడులు తరళతల అవతరణలు హేమా!

పుడమికి నీరందని కన్నీరుమున్నీరు
రైతు పాడిపాలకుండ పాడె కుండగ
చూపూ మాటా కోల్పోయి కుంటిదైన
ధర్మదేవత దీనత కనరాహేమా!

*ప్రకృతి ఆకృతి మన అదీన ప్రతికృతి*
*వ్యక్తి అనిత్యం జాతి సత్యం*
*మానవ పిడుగున పడిన కల్ప వృక్షానికి*
*మంత్రపు కుందేటికొమ్ము ఎందుకు హేమా!*

కుంగదీసే నీటిఎద్దడి మారుమ్రోగే కరువుదరువు
నీరులేక అభివృద్ధి లేదులేదుర ఉండబోదు
గతనీటి ఓటికుండ పగులగొట్టి ఇంకుడుగుంతల
నిండుకుండగ ప్రస్తుత భూబాండం నింపరహేమా!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Hemalu**

* * *